రాష్ట్ర రాజకీయమహాసభ విషయ నిరయ సంఘ సమావేశంలో "పరిశ్రమల" తీర్మానంపై మాట్లాడుతూ, పారిశ్రామికాభివృద్ధి విషయంలో అన్నిప్రాంతాలమధ్య సమతాభావం అవసరమనీ, అన్నిప్రాంతాలను ఒకే ఆర్థికసాయికి తేవటం అవసరమనీ వారన్నారు.

ఎదురుగా 1800 అడుగులఎత్తు కొండమీది భువనగిరి కోట కన్పించేటట్టు నిర్మించిన ప్రత్యేక పెండాల్‌లో విషయనిర్ణయసభ వేడుకప్రారంభమైంది. పరిశ్రమల విషయంలో పలు ప్రాంతాల సమతలాభివృద్ధి" అనే తీర్మానాన్ని శ్రీ పి. వి. నరసింహారావు ప్రతిపాదించారు. ఈ తీర్మానంపై ముఖ్యమంత్రి మాటాడుతూ చేతి పరిశ్రమల అభివృద్ధికి ఒక సంఘాన్ని ప్రభుత్వం త్వరలో ఏర్పరచనున్నదన్నారు.

"రాష్ట్రంలో నూలుమరలు. ఎక్కువగా ప్రారంభించేఅవకాశం ఉన్నది. ప్రతి ఎక్కువగా వండటమేగాక, చేనేతపారిశ్రామికులుగూడా ఆంధ్రలో ఎక్కువగా ఉన్నందున, యీ రాష్ట్రంలో యింకా ఎక్కువ నూలుమిల్లులు నెలకొల్పందుకు అవకాశం ఉన్నది. ఈ విషయం ఇటీవలనే కేంద్ర మంత్రి శ్రీ కే. వి రెడ్డికి తెలిపాము. మన వాదము వారికి నచ్చింది. కొత్తగా నూలుమిల్లులు దేశంలో నెలకొల్పేటప్పుడు ఆంధ్ర ఉత్తరప్రదేశ్‌లకు అధిక ప్రాధాన్యత యిస్తామని వారు పార్లమెంటులోనే ప్రకటించారు." అని శ్రీ సంజీవయ్య వివరించారు.

సహకార రంగంలో చక్కెర పరిశ్రమ గూడా బాగా వ్యాప్తి చెందింది. కొత్తగా మరో ఆరు సహకార చక్కెర [illegible] నెలకొల్పేందుకు లైసెన్సు [illegible] చక్కెర అభివృద్ధిచెందే [illegible] అన్నారు.

ఏ హైదరాబాద్‌లోనో, విశాఖపట్నంలోనో లేక మరో యితర పట్టణంలోనో పరిశ్రమలు నెలకొల్పనంతమాత్రాన రాష్ట్రం అంతా అభివృద్ధి చెందినట్లు కాదనీ, రాష్ట్రంలోని అన్నిప్రాంతాలు సమపాళంగావృద్ధి చెందాలనీవారన్నారు

ఆంధ్ర పారిశ్రామికాభివృద్ధి విషయంలో కేంద్రప్రభుత్వము, వ్యాపారికా సంఘంకూడా మనయెడ సానుభూతి చూపుతున్నారనీ, పారిశ్రామికవేత్తలను ఆంధ్రలో పరిశ్రమలు నెలకొల్ప వలసిందిగా వారు సలహాలిస్తున్నారనిగూడా శ్రీ సంజీవయ్య తెల్పారు. తదనుగుణ్యంగానే ఇతర రాష్ట్రాలనుంచి పారిశ్రామికవేత్తలు ఆంధ్రకు వస్తున్నారన్నారు.

రాష్ట్రప్రభుత్వం కృషివల్ల పదికోట్ల పెట్టుబడితో మందుల కర్మాగారం హైదరాబాద్‌లో ఏర్పడుతున్నది. కర్మాగారాలు నెలకొల్పేందుకు ఉచితంగా 900 యకరాల భూమిని ప్రభుత్వంయిస్తున్నది. భారీ విద్యుత్పరికరాల కర్మాగారంగూడా హైదరాబాద్‌లోనే నెలకొల్ప బడుతుందనే ఆశాభావాన్ని శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

ముఖ్యమంత్రి ప్రసంగించిన అనంతరం తీర్మానం విషయనిర్ణయ సభలో ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డది. తీర్మానాన్ని శ్రీ అక్బర్ అలీ ఖాన్ బలపరిచారు.

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీ మూత

బొగ్గుకు వాగెన్లులేనికారణం కాదట

సికింద్రాబాదు, జూన్ 18

మాచెర్లలోని రామకృష్ణ సిమెంటు ఫ్యాక్టరీకి బొగ్గుసరఫరా చేసేందుకు వాగెను సరిగా సప్లయి చేయలేదనే ఆరోపణను సెంట్రల్ రైల్వే అధికారులు నిరాకరించారు. వాగెన్ల సప్లయికొరత కారణంగా సిమెంటు ఫ్యాక్టరీ పని ఆగిపోయిందని పత్రికలలో వెలువడిన వార్తలను ఖండించుకొని, సెంట్రల్ రైల్వే అధికారులు యీ ఖండన ప్రకటన గావించారు ఈ ఫ్యాక్టరీకి నెలకు 88 వాగెన్ కోటా ఉన్నదనీ, ఆ వాగెను ఏనెలకానెల సరఫరా అయినాయనీ ఆప్రకటనలో వివరించారు.

జోగిపేట గుమాస్తా సంఘ పునరుద్ధరణ

జోగిపేట, జూన్ 19

కొన్ని సంవత్సరాల క్రిందట మరుగునపడిన స్థానిక గుమాస్తాల సంఘం శ్రీ అరిగి లేకయ్య అధ్యక్షతన గత 15న పునరుద్ధరించబడినది ఈ పునరుద్ధరణకు శ్రీ [illegible] విఠల్ తీవ్రమయిన కృషి సలిపి [illegible] దినికి శ్రీయుతులు అరిగి లేకయ్య (అధ్యక్ష) దర్జి కృష్ణప్ప (ఉపాధ్యక్ష) [illegible] అంజయ్య (కార్యదర్శి) [illegible] పాండు కృష్ణ [illegible] ఎన్నికయ్యారు.

న్యాయాయి మంత్రి పర్యటన

హైదరాబాదు, జూన్ 19

వ్యవసాయ, ఆహార, కార్మిక శాఖల మంత్రి, శ్రీ నూకల రామచంద్రారెడ్డి జూన్ 20 న ఉదయం 7 30 గంటలకు బైలుదేరి భువనగిరి వెళ్లి ఆ రోజు రాత్రి 9-30 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు. మరల మరునాడు హైదరాబాదు ఉదయం 9 30 గంటలకు బైలుదేరి భువనగిరి వెళ్లి ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకా రాజధానికి తిరిగి వస్తారు.

రూపాయి నోట్లు మింగిన దొంగ

18 నెలల కఠిన కారాగారవాసం

(మన ప్రతినిధి)

సికిందరాబాదు, జూన్ 19

అసిఫాబాదు స్టేషన్‌లో శ్రీ మల్లేశం అనే వ్యాపారికునికి చెందిన బట్టల మూటను 50 రూపాయలనూ దొంగిలించిన శివకు 11/2 సంవత్సరాల కఠిన కారాగారా వాస శిక్షను రైల్వేల ప్రత్యేక న్యాయాధికారి విధించారు

అనుమానం వేసి శివను అసిఫాబాదు బస్ కేంద్రం వద్ద నిర్బంధించారు. రెండు వందల రూపాయల నోట్లను అతడు మింగేశాడు.

జేబు దొంగలకు కఠిన శిక్షలు

(మన ప్రతినిధి)

సికిందరాబాద్, జూన్ 19

జేబు దొంగతనాలు చేసినందుకు అబుల్‌వహాబ్, గైక్వాడ్ వకీలాలకు రెండు సంవత్సరాల కఠిన కారాగార వాస శిక్షలను సికిందరాబాద్‌లోని రైల్వేల ప్రత్యేక న్యాయాధికారి విధించారు,

జేబు దొంగతనం నేరాలు అధికమవుతున్నవనీ దొంగతనాలు చేసిన వారిపై కఠిన శిక్షలను విధించకపోతే వారు అట్టి పనులు చేయడం మానరని శ్రీ కృష్ణారెడ్డి తాము ఇచ్చిన తీర్పులో అన్నారు.

పంచాయతీ అధ్యక్షునితోలగింపు

హైదరాబాదు, జూన్ 19.

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం తాలూకా కాడిఎడ్డ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఘటం వెంకన్నను 1-7-1961 నుంచి ఆ పదవిలోంచి తొలగిస్తూ సానిక పరిపాలనా శాఖ డైరెక్టర్ ఉత్తర్వు జారీ చేశారు.

నగరపాలక సంఘ సర్వసభ్య సమావేశం

సికిందరాబాద్‌లో జులైలో జరుగుతూందట

(మన ప్రతినిధి)

సికిందరాబాద్, జూన్ 19

బృహత్తర హైదరాబాద్ నగర పాలక సంఘసర్వసభ్య సమావేశాన్ని సికిందరాబాద్‌లో జులైనెలలో జరిపించాలని మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ ఆలోచిస్తున్నారు

రెండు నగరపాలక సంఘాలు విలీనమయినా సికిందరాబాద్‌పౌరుల ప్రయోజనాల సంరక్షణను మర్చిపోలేదని వారికి తెలియ జెప్పడానికే సర్వసభ్య సమావేశాన్ని సికిందరాబాద్‌లో జరిపించడానికి మేయర్ నిర్ణయించారు ఈ ప్రతిపాదనను సికిందరాబాద్ నగం పాలక సంఘ సభ్యులు హృదయపూర్వకంగా బలపర్చారు.

విద్యావకాశాలు

హైదరాబాద్, జూన్ 19

1960 ఆగస్టు 14 న, నవంబరు 24న జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులలో పూర్వ హైదరాబాద్ రాష్ట్రమందు 1947 - 48 పోరాటంలో పాల్గొన్న రాజకీయబాధితుల సంతానానికి, కొడుకు చనిపోయినట్లయితే (అకొడుకు సంతానమైన) మనుమలకు స్కాలర్‌షిప్‌లు, పుస్తకగ్రాంటులు మంజూరు చేయడం జరిగింది. ఒకసారి మంజూరైన స్కాలర్‌షిప్‌ల కొనం మరల ఏసంవత్సరానికానంతరం దరఖాస్తులు పెట్టుకోవలసిన అవసరంలేదని ప్రభుత్వం ఇప్పుడు నిర్ణయించింది. ఈ సహాయాన్ని పొందుతున్న విద్యార్థుల హాజరు, నడవడిక, అభివృద్ధినితెలిపే జాబితాలను పాఠశాల అధిపతులు విద్యాశాఖ డైరెక్టరుకు లేదా మంజూరుచేసే అధికారికి ఎవరికి వంపవలసివుంటే వారికి ఏటా అందచేస్తే సరిపోతుంది ఐతే మొట్టమొదటిసారిగా స్కాలర్‌షిప్‌లు అర్హించేవారు కొత్తగా దరఖాస్తులు పెట్టుకోవలసిందే.

పుస్తక గ్రాంటుకోసం పంపే దరఖాస్తులవిషయంలో వీలయినంత త్వరగా సమర్పించవలసిన అవసరం తొలగిస్తూ ప్రభుత్వంవారికి సంబంధించిన విషయాలను పరిశీలించిందికూడా.

సిమెంటు సరఫరా

హైదరాబాదు, జూన్, 29

నగరంలో సిమెంటు తగినన్ని అందుబాటులోలేదనే [illegible] తగ్గిపోవడం, ఉత్పత్తి కేంద్రాలలో కార్మిక అశాంతి మొదలైన ఇతర కారణాల నుంచి, యీ కొరత కొంతవరకు వ్యాగన్లు సప్లయి కొనందున రైల్వేలు విధించిన రవాణా ఆంక్షల మూలంగానేనని చెప్పవచ్చు. వ్యాగన్ల కొరత వల్ల ఏర్పడిన ఇబ్బందులను తొలగించడానికి రోడ్డు ద్వారా సిమెంటు రవాణా చేయనిశ్చయించడం జరిగింది. రాష్ట్ర అధికారులు సూచించిన ప్రతిపాదనల క్రమగుణంగా, తాత్కాలికంగా 10 నుంచి 22 టన్నుల వరకు సిమెంటు కావలసిన పౌరులు ఎవరైనా నేరుగా ఫ్యాక్టరీ నుంచిసిమెంటు పొందడానికి అనుమతినిచ్చే అధికారాన్ని మద్రాసు ప్రాంతీయ సిమెంటు వ్యవహారాల అధికారాలు రాష్ట్ర కంట్రోలు వస్తువుల శాఖా డైరెక్టరుకు అప్పగించారు కాబట్టి సిమెంటు కావలసిన పౌరులు అది ఎందునిమిత్తం కావలసిందో, అవసరాలకు సరిపడే సంజాయిషీ లెక్కలను చూపుతూ, మునిసిపల్ పర్మిటునంబరు లేదా వాళ్లు ఇంతకు ముందు ఇనుము, ఉక్కు నిమిత్తం యీ ఆఫీసుకు పెటుకుని వున్న దరఖాస్తునంబరు ఉదహరిస్తూ పూర్తి వివరాలు కంట్రోలు వస్తువుల శాఖ డైరెక్టర్, ఆబిడ్‌రోడ్డు, హైదరాబాదుకు తెలియజేయాలి. అంతేగాక సికింద్రాబాద్, కృష్ణా, మంచిర్యాల, విజయవాడ లేక పర్యం వీటిలో ఏ ఫ్యాక్టరీ నుంచి సిమెంటుకావాలో వివరంగా పేర్కొనాలి. దరఖాస్తుదారులు ఫ్యాక్టరీ నియమించిన తేదీకి రోడ్డు ద్వారా సిమెంటు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని హామీకూడా వ్రాసివ్వాలి. ఈ అవకాశం హైదరాబాదు. సికింద్రాబాదు నగరవాసులకు; 1961 జులై 15 వ. తేదీవరకు మాత్రమే ఆచరణలో ఉంటుంది.

హంగేరీలో 12 గురు మతగురువులకు శిక్ష

బుడాపెస్టు, జూన్ 19

హంగేరీలో 12 గురు రోమన్ కాథలిక్ మతగురువులు, ప్రచారకులకు శిక్షలు విధించారు,

ప్రభుత్వ వ్యతిరేక చర్యలలో పాల్గొంటున్నారనే కారణంతో శిక్షలు విధింపబడిన వారిలో ఒక మతగురువుకు 12 సంవత్సరాలు శిక్షవిధించారు. మిగతావారికి రెండున్నర సంవత్సరాలనుంచి 8 సంవత్సరాలవరకు శిక్షలువిధించారు వారందరికి కలిపి మొత్తం 70 ఏండ్లు శిక్ష విధించారు.

జంట నగరాలలోని ఆర్. టి. సి. సిబ్బంది సభ

హైదరాబాదు, జూన్ 18

జంట నగరాలలోని ఆర్. టి. సి. సిబ్బంది నిన్న సాయంత్రం వై. యం. సి. ఎ. హాలులో సమావేశమయ్యారు. 3000 ల మంది ఆర్. టి. సి సిబ్బందికి ప్రాతినిధ్యం వహించే 110 మంది ప్రతినిధులు యీ సమావేశంలో డాక్టర్ అబ్రహం పి. వెంకటేశ్వరరావు, అధికారిగారలు ప్రసంగించారు.

భువనగిరిలో జరుగుతున్న రాజకీయ మహాసభ సందర్భంగా ఏర్పరచిన "ఆంధ్ర ప్రదేశ్ ప్రదర్శనం" లో ఒక భాగం.

కాంగ్రెసువాదులకు శ్రీ రంగారెడ్డి హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

లేన ఆంధ్ర కాంగ్రెసు ప్రముఖులు తదితర నాయకుల నిర్మాణం పటాసాను భూతి ప్రకటిస్తున్న తీర్మానాన్ని విషయ నిర్ణయసభ ఆమోదించిందా, పట్టాభి సీతారామయ్య, స్వామి సీతారామ్, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, జె. కె. ప్రాణేశాచార్య, రావు అచ్చయారావు, మున్నగువారిని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ఒరిస్సా ఎన్నికల ఆంధ్ర కాంగ్రెస్ కృషి

మధ్యంతర ఎన్నికలలో ఒరిస్సా ప్రజలు కాంగ్రెసుకు ఘన విజయాన్ని చేకూర్చినందుకు వారిని ఉత్కళ కాంగ్రెసు సంఘాన్ని అభినందిస్తున్న తీర్మానాన్ని శ్రీ పెమ్మరాజు వెంకటరావు ప్రతిపాదిస్తూ ఇలా చెప్పారు.

"ఉత్కళ రాష్ట్రంలో కాంగ్రెసుకు సంభవించిన ఈ విజయంలో ఆంధ్ర కాంగ్రెసు ముఖ్యంగా ఆరోగ్యమంత్రి బి. వి. జి, రాజుగారు నిర్వహించిన పాత్ర గమనించదగినది. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెసుకు ఆ రాష్ట్రంలో మెజారిటీ రావడం ఇదే మొదటి పర్యాయం.

గత పది సంవత్సరాలలోను [illegible] మాజీ మహారాజులు [illegible] పక్షపాతుపేర ఒకసంస్థను పాపించుకొని కాంగ్రెసుకు వ్యతిరేకంగాపనిచేశారు. ప్రజా సోషలిస్టుపార్టీ, కృషి, కమ్యూనిస్టు పార్టీ ప్రచారంకూడా ఇందుకు చేయాతనిచ్చాయి. కాని ఈ ఎన్నికలలో అభివృద్ధి నిరోధకులైన గణతంత్ర పరిషత్తునేకాక, ఇతర చిన్న చిన్న పార్టీలనుకూడా కాంగ్రెసు, ఆశించనంత పెద్దమెజారిటితో [illegible] బలాన్ని స్వాధీనం [illegible] న్యతంత్రులను గెలిపించటంవల ప్రయోజనం లేదనికూడా అక్కడి ప్రజలు ఈ ఎన్నికలద్వారా గుర్తించారని రుజువు అవుతున్నది. కాంగ్రెసు తప్ప మరొక రాజకీయసంస్థ సుస్థిరమైన పరిపాలనను ఇవ్వలేదని దేశానికి చాటిచెప్పిన ఒరిస్సాప్రజలకు అభినందన వచ్చే సాధారణ ఎన్నికలలో దేశమంతటా కాంగ్రెసుకు ఘనవిజయం కలగడానికి ఇదినాంది.

కేంద్రకమ్యూనికేషన్ల ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ తీర్మానాన్ని బలపరుస్తూ ఇలాఅన్నారు:

ఒరిస్సాలో మిశ్రమమంత్రివర్గాన్ని రద్దుచేసి ఎన్నికలు జరిపించాలన్నప్పుడు పార్లమెంటు సభ్యులలో అభిప్రాయ భేదాలు కలిగాయి. ఎన్నికల ఫలితంవల్ల, కాంగ్రెసు చేసిన నిర్ణయము సబబైనదని రుజువుఅయింది ఈ నిర్ణయం చేయడంలో రాజ్యాంగానికి ఏ విధంగాను వ్యతిరేకంగా కాంగ్రెసు వ్యవర్తించలేదు. ఈ సందర్భంలో ప్రతిపక్షాలు కాంగ్రెసుపై చేస్తున్న ఆరోపణలో వాస్తవం ఏమీలేదు. ఈ ఎన్నికల కారణంగా అభివృద్ధి నిరోధక పార్టీలతో కలయిక అంతమైంది. కేరళలో కూడా ఇలాంటి కలయిక అవసరం ముందు ఉండబోదని ఆశిస్తున్నాను

శ్రీ వానుదేవ నాయక్‌గారుకూడా తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించారు.

తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ సమయంలో ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు

దేశ పురోభివృద్ధి

ప్రణాళిక మంత్రి రంగారెడ్డిగారు తృతీయ ప్రణాళికపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇలా చెప్పారు.

స్వాతంత్ర్య సముపార్జనా నంతరం మన స్వతంత్రాన్ని సురాజ్యంగా రూపొందించుకునే విధానం గూర్చి అవలంభించ వలసిన మార్గం గూర్చి స్వాతంత్ర్యానికి ముందుగానే కరాచి సభ నాటి నుంచి తీర్మానాలు చేస్తూనే వచ్చాము 1938 లోనే కాంగ్రెస్ శ్రీ నెహ్రూ అధ్యక్షతనను, గిరిగారు సహాయకార్యదర్శిగా సహకార పద్ధతిన పణాళిక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నాము

దేశంలో అప్పుడప్పుడు ఏర్పడుతున్న కరువు కాటకాలు ప్రధాన అవసరాలైన తిండి గింజలు, వంచదార, బట్టలాంటి వస్తువుల ధరలు హెచ్చుతూ ఉండడం వగైరా చూస్తూనే ఉన్నాము ఉత్పత్తిని హెచ్చించి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసి ఉంది అయితే కేవలం ఉత్పత్తి హెచ్చించినందున ప్రయోజనం లేదు. మన రాష్ట్రం ఆహారపదార్థాలనుఅదనంగా పండిస్తూ ఇతర తరుగు రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నప్పటికి మనరాష్ట్రంలోనే రెండుపూటలా ఆహారం లభించని దురదృష్టవంతులు ఎందరో ఉన్నారు. ఈ ఆర్థిక అవకతవకలు లేకుండా సమాజవ్యవస్థను మార్చాలనికూడా మన ఆశయం. జమీందారీ విధానం రద్దుచేశాం. భూ సంస్కరణల ద్వారా సాంఘిక న్యాయం కానం కూడా కృషిచేస్తున్నాము ఇలా అన్నిరంగాలలో, అరిక సాంఘిక క్షేత్రాలలో న్యాయం సమ్యాత ప్రవేశపెట్టడానికి యత్నం చేస్తున్నాము. ఇందుకోసమేకాక, బీదలకు బంజరుభూములు ఇప్పించి, బీద రైతాంగం సహకార విధానం ద్వారా వ్యవసీకృతం కావడానికి మన ప్రణాళికలో అవకాశం కల్పించాము. రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయాయి. మూడవ ప్రణాళిక పొంగణంలో ఉన్నాము. కాని ఈ ప్రణాళిక ప్రభుత్వానికి ఉద్యోగులకు సంబంధించిందేకాక ఇది ప్రజల ప్రణాళిక అని అందరూ గుర్తించేటటు చేయవలసిన గురుతర బాధ్యత కాంగ్రెసు పేవకులపై ఇతర్లకంటే హెచ్చుగా ఉంది. ప్రణాళికలే అక్కరలేదని విమర్శించే సంస్థలు ఉన్న ఈ రోజులలో కాంగ్రెసు కార్యకర్తలు ప్రత్యేకంగా కృషి చేయాలి.

తృతీయ ప్రణాళిక

మన రాష్ట్ర మూడవ ప్రణాళిక క్రింద రూ. 305 కోట్లు వ్యయం కేంద్రం నిర్ణయించారు. కాని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మనకు కొంతఅన్యాయమేజరిగిందనినెప్పాలి ప్రణాళికలో అధికభాగం నాగార్జున సాగర్ లాంటి నీటి పారుదల పథకాలకే కేటాయించ వలసి వచ్చింది. ఇందువల పారిశ్రామికాభివృద్ధికి కాని ఇతర రంగాలలో అభివృద్ధికి కాని ధనా భావం ఏర్పడింది. విద్యుచ్ఛక్తి కరువు మన రాష్ట్రంలో తీవ్రంగా ఏర్పడింది. కొత్త విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టడానికి అవకాశం లేకుండా పోతున్నవి.

ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానం రెండు సంవత్సరాల క్రితం భారత దేశంలో ప్రథమంగా మనమే ప్రవేశపెట్టాం పంచాయితీలు, సమితులు, పరిషత్తులు ఉత్సాహ జనకంగా పని చేస్తున్నాయి. వీటికి ఎన్నికలు కూడా చాలా వరకు పోటీ లేకుండానే జరిగాయి. అయితే ప్రతి పంచాయితీ సమితి కాంగ్రెసు క్రిందనే ఉండేటట్టు చూడవలసిన బాధ్యత కాంగ్రెస్ వాదులపైన ఉంది. ఈ సంస్థలను జయప్రదంగాను ప్రజలకు లాభం కలిగేట్టుగా నిర్వహించడంలో కాంగ్రెసు ముందంజవేసి మార్గదర్శకత్వం వహించాలి. అందుకే సమితులలో కాంగ్రెసు పార్టీలు ఏర్పాటు చేసుకుంటున్నాము కాని అధికారాన్ని కాంగ్రెసువరకే పరిమితం చేసుకొనడానికికాదు. స్థానిక కాంగ్రెసు సంఘాలు సమితులతో సంపూర్ణంగా సహకరించి ప్రజాస్వామిక వ్యవస రాష్ట్రంలో సిరిమైన వనాదులుకలిసి ఉండడానికి తోడ్పడాలి.

పంచాయతీరాజ్యం ; ఆంధ్ర ముందంజ

పంచాయితీ రాజ్యం ఆంధ్ర ప్రదేశ్‌లో విజయవంతంగా జరుగుతున్నదని ఇతర రాష్ట్ర నాయకుల ప్రశంసల నందుకున్నవి. కాని అంతమాత్రంతో కాంగ్రెసువాదులు అప్రమత్తులై ఉండి "కంచెయే చేను మేసె" నన్న నామతగా పంచాయితీలు బలహీన పడ్డాయి,

నల్లగొండ, హైదరాబాదు జిల్లా పరిషత్తుల అధ్యక్షులు శ్రీ జి. యస్ రెడ్డి, డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీ నరసయ్య తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించిన అనంతరం, సభవారు దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు (తీర్మాన పాఠాన్ని ఆంధ్రభూమి ఇదివరకే ప్రచురించింది)

పరిశ్రమల తీర్మానం

దేశ పారిశ్రామికాభివృద్ధిలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ లాంటి ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్న తీర్మానాన్ని శ్రీ పి. వి నరసింహారావు ప్రతిపాదిస్తూ ఇలా అన్నారు. ప్రణాళికా బద్ధంగా దేశం అభివృద్ధి చెందుతున్నప్పటికి, ఈ అభివృద్ధి ప్రయోజనం అన్ని రాష్ట్రాలకు సమంగా లభించడం లేదనడానికి, ఈ రెండు ప్రణాళికలు అమలు జరిగి నప్పటికి ఆంధ్ర ప్రదేశం పారిశ్రామికంగా వెనుకపడే ఉండడం తీర్మాణం ప్రణాళిక క్రింద ఏర్పాటు చేసున్న భారీ పరిశ్రమలు ఏవీ, అన్ని సౌలభ్యాలు అవకాశాలు ఉన్నప్పటికి, మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం లేదు ఇందుకు భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ఒక ఉదాహరణ ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో ఇందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నప్పటికి మనకది లభిస్తుందన్న నమ్మకం లేదు. ఇలాంటి అవకతవకలు. అన్యాయాలు జరగకుండా ప్రణాళికా రచయితలు అధికారు చూడవలసి ఉంది లేకపోతే కొన్ని ప్రాంతాలు సవ్యపథాన పురోగమిస్తూ ఉంటే మరికొన్ని వెనుకపడిపోతాయి. అది కలతలకు, అసంతృప్తికి దారితీస్తాయి.

మనకు న్యాయంగా రావలసిన పరిశ్రమలకోసం మన మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు ఢిల్లీకి వెళి "పైరవీ"లు చేసుకోవలసినదౌర్భాగ్య స్థితి ఏర్పడింది ఇది ఎవరికీ శ్రేయస్కరం, మర్యాదకరంకాదు.

శ్రీ వానుదేవ నాయక్. శ్రీ మీర్ అక్బరలీఖాన్ తీర్మానాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. నిరుద్యోగం దినదినం వృద్ధిచెందుతూన్న హైదరాబాదులోను, రాష్ట్రంలోని ఇతరప్రాంతాలలోను పరిశ్రమల స్థాపన జరగకపోతే, సాంఘిక సంక్షోభం తప్పదని హెచ్చరించారు.

ముఖ్యమంత్రికూడా తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించిన అనంతరం అది ఏకగ్రీవంగా ఆమోదించారు.

పాక్ కర్షకులకు పన్ను మినహాయింపు

రావల్పిండి, జూన్ 18

ఇంకా ఎక్కువ భూమిని సాగులోకి తీసుకొని రావటానికి గాను వ్యవసాయ దారులకు పన్ను మినహాయింపు సౌకర్యం కల్పించే పథకం ఒకటి పాకిస్తాన్ ప్రవేశపెట్టనున్నది

కొత్త పరిశ్రమలు నెలకొల్పి పారిశ్రామికులకు పాకిస్తాన్‌లో ఇప్పుడు ఇటువంటి సౌకర్యం ఉన్నది.

ఈ పథకం ప్రకారం కొత్తభూమిని సాగులోకి తెచ్చేవారికి మూడేళ్ళ వరకు పన్నుమినహాయింపు సౌకర్యం లభిస్తుంది. ద్వితీయ ప్రణాళికా కాలంలో వ్యవసాయోత్పత్తిని నూటికి 30 వంతులు హెచ్చింపాలన్న లక్ష్యాన్ని సాధించటానికి ఈసౌకర్యం కల్పిస్తున్నారు.

బెల్లం, జూన్ 19

"గోవాలోని ప్రజలలో చైతన్యం రేకెత్తించడానికి తమ పరిచయాలను పెంపొందించు కోవడం అవసరం" అని ఇక్కడ సభలో శ్రీమతి అరుణా అసఫాలీ చెప్పారు.

హైదరాబాదు, జూన్ 19

ఉస్మానియా వైద్య కళాశాలలోని లెక్చరర్ శ్రీ యం. సంజీవరావుకు మద్రాసు యూనివర్సిటీవారు వైద్య శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ యిచ్చారు.

సివిల్ ఇంజనీరింగ్ కాలేజి (మచిలీపట్నం)

ఎ. ఎం. ఐ. ఇ. పరీక్షలకు శ్రేష్ఠమైన శిక్షణనిచ్చే సుప్రసిద్ధ సంస్థ. అప్లికేషన్ ఫారం యితర వివరాలు 25 న.పై.కు నెం: 2 విజయలక్ష్మి గ్రామర్‌స్కూలునకు ఎదురుగా నున్న మా హైదరాబాదు బ్రాంచి ఆఫీసులో పొందగలరు.

ఎన్.టి. జ్ఞానప్రకాశం. ఎం.ఇ.ఎ.ఎం.ఐ.యి.

ప్రిన్సిపాల్



అనేకమంది డాక్టర్లు పసిపిల్లల అమూల్ పాల ఆహారంతో సత్ఫలితాలను పొందారు. పసిపిల్లలకు 18 మాసాలపాటు దీనిని యిచ్చి పోషించి అనేక కేంద్రాలలో జరిపిన పరిశీలనలపై డాక్టర్లు యిచ్చిన నివేదికల నుండి కొన్ని భాగాలు యిచ్చట ఉదహరించబడినవి:

- "పసిపిల్లలందరూ యీ ఆహారాన్ని త్వరగా జీర్ణించుకున్నారు."
- "ఈ పాలను పసిపిల్లలు ఎంతో యిష్టంగా త్రాగారు–తరువాత కొంత మంది యితర రకాల పాలను ముట్టుకోవటంకూడా మానివేశారు."
- "పసిపిల్లల దామాషా ఎదుగుదల, ఇతర పరిశీలనా ఫలితాలుకూడా–పసిపిల్లల పోషణకు యీ పాలు తృప్తికరమైన నాణ్యత స్థాయికి వచ్చాయన్న అంశాన్ని రుజువు చేస్తున్నాయి."
- "తల్లులకు యిదొక వరప్రసాదం."

ఈ పసిపిల్లల ఆహారం శ్రేష్ఠమైన తాజా పాలనుండి తయారుచేయబడినది. విటమినులు, ఖనిజములతో బలమైన సంపూర్ణ ఆహారం.

నీలము, తెలుపు రంగులతో ఆకర్షణీయమైన డబ్బాలో 500 గ్రాములు (పానుకంటె 10 శాతం ఎక్కువ) చేయితగలని అమూల్ పాల ఆహారం పుంటుంది. దీర్ఘకాలం తాజాగా వుంచుటకై దీనిని నత్రజనిలో నీలు చేసి.

అమూల్ ఒక్కటే భారత ప్రమాణాల సంస్థచే ఆమోదించబడిన పిల్లల ఆహారం

ఉత్పత్తిదారులు: కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్

భారతదేశంలో ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: VOLTAS వోల్టాస్ లిమిటెడ్

మీ బిడ్డకొక ప్రత్యేకతవుంది...అలాగే అమూల్ పసిపిల్లల పాల ఆహారం

సంవత్సరాంతంలోగా గోవాకు విముక్తి

ప్రజలు తలచుకుంటే కష్టసాధ్యం కాదని శ్రీ మీనన్ ఉద్ఘాటన

పోర్చుగల్ సైనికులకు బ్రిటన్ శిక్షణ ఇస్తున్నందుకు భారత రక్షణ మంత్రి విచారం

బొంబాయి, జూన్ 19

"బ్రిటన్ సైనిక దళాలను పోర్చుగల్ సైనిక శిక్షణార్థం పంపడానికి బ్రిటిష్ పార్లమెంటు నిశ్చయించడం చాలా విషాదకరం వాస్తవానికి బ్రిటిష్ వ్యవహారాలను గురించి ప్రస్తావించడం నాకిష్టంలేదు. అయినా ఈ కల్లోల దశలో బ్రిటిష్‌వారు సహాయ మివ్వడంతో పోర్చుగీసు వారి ప్రతిష్ఠ పెరుగు తున్నది" అని, భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ గోవా విమోచనోద్యమం పదిహేనవ వార్షికోత్సవ సభలో అన్నారు.

ఈనాడు ప్రపంచంలో పోర్చుగీసుకు ఎంత విశాల సామ్రాజ్యంఉన్నా అది విశ్లేషణగా నిలబడ లేక పోవడానికి హేతువు వారికి, మన కూ అనేక కూటాలలో సమంగా పొత్తు ఉండడమే. అయితే కొన్ని సైనిక కూటాలతో మనం మార్పులు చేసుకోబోతున్నాం. అటాంటిక్ కూటమిలో బ్రిటన్, ఫ్రాన్సులతో పోర్చుగల్‌కి ఉన్న సంబంధాలు దాని పలన విధానానికి దోహద మిస్తున్నవి.

"పోర్చుగల్ ప్రధాని సాలజార్‌ను అధిక రించ గల వారు పైకం ఇంతకంటె గట్టిమాటలు చెప్పినా చివరకు సామ్రాజ్య వాదాన్ని వదలి తమకు తాము పలవలకు స్వేచ్ఛ నిచ్చిన విషయం మరచి పోకూడదు

సభను గూర్చి ప్రస్తావిస్తూ, శ్రీ మీనన్; ఈ విమోచనోద్యమ భారం మన శ్రీవ యత్నంగానే కాక ఇతరు ప్రయత్నంగా కూడా ఉన్నదన్నారు

గోవా జాతి అనేది వేరే లేనప్పుడు, గోవా సమస్య లేనే లేదంటూ, శ్రీ మీనన్, గోవాలోని భారతీయుల సమస్యగా దీనిని భావించాలన్నారు. ఈ సమస్య పరిష్కారం అయే వరకూ జాతీయ స్వాతంత్ర్య సంగ్రామం ముగియనట్లే, అన్నారు.

ఈ ఉద్యమం పదిహేనేళ్ళుగా సాగుతున్న క్షణాలే అదేమీ ఆశ్చర్య పడవలసింది కాదు. ఇంగ్లీషు వారిని [illegible] మనకు 90 సంవత్సరాలు పట్టిందని గుర్తించు కోవాలన్నారు శ్రీ మీనన్. గోవాలోని భారతీయులు తమ, సర్వ శక్తులతో నిలబడితే ఈ సమస్య 1961 ముగియకుండానే పరిష్కారమైతీరుతుందన్నారు, శ్రీ కృష్ణ మీనన్.

ప్రభుత్వం తోడ్పాటు అవసరం

ఢిల్లీసభ అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్, 19

ప్రభుత్వం తన సర్వ శక్తులూ కూడ గట్టుకొని అన్ని విధాల యత్నించి విదేశీయుల పెత్తనానికి ఈ సంవత్సరాంతంలోగా స్వస్తి జరిపించాలని ఇక్కడ జరిగిన గోవా విమోచనోద్యమ సమితి సమావేశం కోరింది.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ దివాన్ చమన్‌లాల్, తారిక్, శ్రీమతి సరళాశర్మ ఈ సభలో మాట్లాడారు

పార్టీ భేదాలను విస్మరించి భారతీయులందరూ ఈ ఉద్యమానికి తోడుపడాలని తీర్మానించారు.

అంగోలాలో పోర్చుగీసువారు జరిపిన దారుణహింసా కాండను నిరసిస్తూ ఒక తీర్మానం చేశారు.

పోర్చుగీసుతో పోరాటానికి సంబంధించి సంతవరకూ అంగోలాతో మనకు దగ్గర సంబంధం ఉన్నది గోవాలో భారతీయులపై జరిపే దారుణచర్యల వంటివే పోర్చుగల్ నియంత అన్ని చలనలలో నడుపుతున్నారు. ఈ నిరంకుశత్వం అంత మొందాలని తీర్మానించారు.

గోవా సరిహద్దులలో విమోచనోద్యమ నిర్వహణకు ప్రభుత్వం అనుమతించాలని, గోవా ప్రజలూ, పరివారాలలోని వారూ చలనవాధులనుఎదిరించడానికిఅంగీకరించాలని అంటూ శ్రీ చమన్‌లాల్, పోర్చుగల్ నియంతవంటి నిరంకుశుడు ఈ ప్రపంచంలోనే ఉండరన్నారు.

హుబ్లీప్రాంతంలో రైలు పట్టాలుతప్పిన సంఘటన

ముగ్గురికి స్వల్ప గాయాలు

హుబ్లి, జూన్ 19

బిజాపూర్–గదగ్‌ప్యాసింజర్ రైలు మొన్న కర్లిమటి, బాగల్‌కోట స్టేషన్ల మధ్య పట్టాలు తప్పగా ముగ్గురు ప్రయాణికులు, ఇదరు పైర్‌మెన్లు స్వల్పంగా గాయపడ్డారు.

ఇంజను నాలుగు పెట్టెలు పట్టాలు తప్పినపట

ప్రజాసోషలిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళిక

ముసాయిదాపై జాతీయ కార్యవర్గం పరిశీలన

మదాసు, జూన్ 19

ప్రస్తుతం ఇక్కడ సమావేశం జరుపుతున్న ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాకు వేరుతురూపం ఇవ్వగలరని అనుకొంటున్నారు.

పి ఎస్ పి. కార్యవర్గం చెందిన సమావేశం రేపుముగిసింది.

ఎన్నికలప్రణాళిక ముసాయిదాలో కొన్ని అంశాలపై కార్యవర్గం ఈరోజు ఉదయం ఇక్కడ చర్చ జరిపినది. ఆ అంశాలు ఇవి;

భారత్ భుభాగంపై చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమం, గోవా సమస్య, ఆదాయాల లోక్యత్యాసాలు, నిరుద్యోగం, అధికార వికేంద్రీకరణ.

పూనాలో రాష్ట్రపతి విశ్రాంతి

పూనా, జూన్ 19

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ బొంబాయినుంచి ప్రత్యేక రైలులో తన ఉదయం ఇక్కడకు వచ్చారు. రాష్ట్రపతి వెంట బొంబాయి గవర్నరు శ్రీ ప్రకాశ కూడా ఉన్నారు. రాష్ట్రపతికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్ స్వాగతమిచ్చారు రాష్ట్రపతి ఇక్కడ పదిరోజులు విశ్రాంతి తీసుకుంటారు.

దౌత్యాధికారుల పట్ల చైనా ప్రవర్తన

కేంద్రప్రభుత్వవిధానంమారాలని శ్రీ రంగా ప్రకటన

నిడుబోలు, జూన్ 19

చైనాలో ఇండియా రాయబార కార్యాలయ ఉన్నతోద్యోగిగా నియమింపబడిన శ్రీ బి. రాజన్ రాజినామా వల్ల చైనాలో మన రాయబార వర్గానికి ఎంత గౌరవముందో తెలుస్తోందని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ రంగా ఇక్కడ అన్నారు. ఇలా ప్రవర్తిస్తున్న చైనావట్ల ఇప్పటికయినా మన ప్రభుత్వ విధానాన్ని మార్చుకొని అక్రమిత ప్రాంతాన్ని దళపరుచుకోవాలన్నారు.

జపాన్ ప్రధాని అమెరికా పర్యటన

టోక్యో, జూన్ 19

అమెరికాలో అధికార పర్యటన జరపటానికి గాను జపాన్ ప్రధాని హయాతో ఇకెడా ఈ రోజు ఉదయం ప్రయాణమైవెళ్ళారు వాషింగ్‌టన్‌లో జకెడా అధ్యక్షుడు కెన్నెడీతో చర్చలు జరుపుతారు.

కారుప్రమాదంలో దేశ్‌ముఖ్‌కు గాయాలు

నాగపూర్, జూన్ 19

కేంద్ర ఆహారమంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్, శ్రీమతి దేశ్‌ముఖ్, మహారాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ భగవంతరావు గాధే ప్రయాణం చేస్తున్న కారు చాందా, కాడోలా రోడ్డుపై ఒక గుంటలో పడిందని నిన్నరాత్రి అందిన అధికారిక సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

శ్రీ దేశ్‌ముఖ్‌కు నుదుటిపై దెబ్బ తాకినది. ఆయనభార్య కాలి ఎముక విరిగినది. శ్రీ గాధే కుడి చేయికి గాయంతగిలింది వీరందరినీ వెంటనే ఒక జీపులో చాందా తీసుకొని వచ్చారు.

తడోబాలో ఒక సమావేశంలో పాల్గొనటానికి గాను వారు చాందా నుంచి వెడుతుండగా ఈ ప్రమాదం సంభవించింది.

కాకినాడ, జూన్ 19

ఇక్కడ రైల్వేలైనుపై ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి హైపవర్ డిపార్టుమెంటు వారు ప్రాథమికపరిశోధనలు జరుపుతున్నారు.

న్యూఢిల్లీ, జూన్ 19

బీహార్ కాంగ్రెస్‌లోని ఉభయ వర్గాలమధ్య పొత్తుకు సానుకూలాలు అధికంగానే కనిపిస్తున్నాయని, పార్లమెంటు సభ్యుడు డాక్టరు రాంసుభగ సింగ్ తెలుపుతున్నారు.

త్యాగబుద్ధి, ఆత్మార్పణ భావంతో దేశ సౌభాగ్యానికి కృషి

కేశవనగర్‌లో త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉద్బోధ

ప్రదేశ్ కాంగ్రెస్‌రాజకీయమహాసభలుప్రారంభం

కేశవనగర్, జూన్ 19

స్థానిక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ మహాసభ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య "ఈ జెండా నీడన నిలచి మనం విదేశీ ప్రభుత్వంతో పోరాడాము" ఈ నీడన నిలచే మనం భూసామ్య వ్యవస్థా చిహ్నాలైన జాగీర్దారీ, జమీందారీలను తుడిచి పెటాలి. పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనానికి ఈ జెండా నీడనిలచే మనం కృషిచేయాలి వున్నది" అని వ్యక్తీకరించారు.

ఈ మహాసభలు నేటినుండి మూడురోజులు జరుగుతాయి. బహిరంగంగా జరిగే మహాసభలకు రేపటి రోజు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సందర్భంలోనే మహిళా పంచాయతీమహాసభ, నిర్వహణ జరుగుతుంది పంచాయితీ మహాసభలో అఖిలభారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీయు.యన్ ధేబర్ ప్రసంగిస్తారు.

జండా ప్రతిష్ఠోత్సవం

"వందే మాతరం" గీతికాగానంతో ప్రారంభమయింది. కాంగ్రెస్ సేవాదళ స్వచ్ఛంద సేవకులు పతాక వందనం చేశారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కె.విరంగారెడ్డి, సాంఘిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీవల్లూరి బసవరాజు, నల్గొండ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి యస్. రెడ్డి తదితర ప్రముఖ కాంగ్రెస్ నాయకులు విచ్చేశారు.

కాంగ్రెస్ సేవాదళాన్ని, ప్రజా సమూహాన్ని ఉద్దేశించి, యీ సందర్భంలో ప్రసంగిస్తూ మంత్రి "దేశ క్షేమానికి [illegible] అంశాలు కావాలి. దేశాభివృద్ధి మీరంతా స్వచ్ఛందంగా త్యాగం చేయాలి. కుల, మత, వర్గ, భాషా ప్రాంతీయ విద్వేషాలను విస్మరించి దేశ పరిపుష్టికి సమైక్యంగా మన మంతా కృషిచేయాలి." నగరాల్లోనే గాక ప్రతి గ్రామంలో, వాడవాడలా మాతృసంస్థలు నెలకొల్పబడాలి" అని ఉద్బోధించారు.

చైనా దురాక్రమణ ధోరణిని అభిశంసిస్తూ శ్రీ సంజీవయ్య "మాతృదేశ స్వాతంత్ర్య రక్షణకై అందరూ సన్నద్ధం కావాలి" అని విజ్ఞప్తి చేశారు.

"కాంగ్రెస్ స్వచ్ఛంద సేవకులందరిమీద యీ రాజకీయ మహాసభలో వందర్భంలో అతిముఖ్య బాధ్యత వున్నది. మహాసభలు ప్రశాంతంగా జరిగేందుకు సర్వ యత్నాలనూ చేయాల్సివున్నది" అని ముఖ్య మంత్రి హెచ్చరించారు.

కేశవనగర్ శోభ

ప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ మహాసభలు జరిగే "కేశవ నగర్" పండగ కళతో శోభాయమానంగా వున్నది. "వందడిగా పెళ పెళలాడుతున్న కేశవనగర్‌లో త్రివర్ణపతాకం గర్వంగా ఎగురుతూ, మరింత సయబానందదాయకం చేసింది.

తెలంగాణాకు చెందిన ప్రఖ్యాత కాంగ్రెస్ నాయకులు సరార్ జమలాపురం కేశవరావు గారి

(మిగతా 2వ పేజీలో)

మేలుకొలుపుల గడియారాలు

జాన్, జూన్ 19

మేలుకొలుపులు బడకస్తుల కోసమేకాదు, రాజభోగంగానూ, దైవసేవగానూకూడా ఈ దేశంలో వ్యవహారం ఉండేవి. వాటి ప్రయోజనంతో నిమిత్తం లేకుండా సూర్యోదయ మయిన గూమున్నరకు ఆకాశవాణి వారు సుప్రభాతం వినిపిస్తున్నారు.

ఇటువంటి ప్రమాదా లేమీ రాకుండా ఉండగలందులకు అలారం గడియారాలు అమలులోకి వచ్చాయి. ఇప్పుడు వాటి స్థానంలో మన కోరికల ననుసరించి మేలుకొలుపులు పాడే యంత్రంతో నిండిన గడియారాలు రానున్నాయి.

కాశ్మీర్ సరిహద్దులో సంచలనం

యుద్ధ విరమణ రేఖను అతిక్రమించటాన్ని సహించబోమని రక్షణ మంత్రి హెచ్చరిక

బొంబాయి, జూన్ 19

"కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖనుదాటి అడుగు పెట్టినట్లయితే భారతదేశం సహించేది లేదు" అని రక్షణ మంత్రి కృష్ణమీనన్ ఇక్కడ బహిరంగ సభలో కాశ్మీర్‌పై పాకిస్తాన్ మూక ఉమ్మడి ప్రవేశోద్యమాన్ని ప్రస్తావిస్తూ, హెచ్చరించారు.

ఈ దురాక్రమణ [illegible] మనం [illegible] యాయుధులైన వ్యక్తులు వచ్చినవారే ప్రభుత్వంఊరుకోదు,అయితే1955లో నిరాయుధ సత్యాగ్రహులపైకాల్పులు జరిపిన గోవా పోర్చుగీసు వారివలె మేము నిరాయుధులపై కాల్పులు సాగించము. సాయుధదళాలకు ఆయుధాలతోనే ఎదురు సమాధానమిస్తాము" అని మీనన్ ఉద్ఘాటించారు.

పాకిస్తాన్ ఈ సంబంధమైన ఉద్దేశంతో ఉన్నటు వచ్చే వార్తలు నిరాధారాలనీ, వాటిని తాను నమ్మబోవడంలేదనీ అన్నారు.

"గత పది పదమూడేళ్లుగా భారతదేశం ఈ యుద్ధ విరమణరేఖను అతిక్రమించక పోవడానికి హేతువు దాని సహనమే. అంతేకాని విరికితనం కాదు. పైగా అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంఘించడం మనం చేసే పనికాదు. అయినా ఈమధ్యకాలంలో పాకిస్తాన్ కాశ్మీరులో చాలా మాతుకాలు సాగించింది.

"కాశ్మీర్ వ్యవహారాలలో చైనాతో కానిమరేఇతరదేశాలతోకానిపాకిస్తాన్ ఒడంబడికలు చేసుకుంటే భారతదేశం సహించదు. ఈ సందర్భంలో చైనాకూడా ఒక అంశాన్ని గుర్తించాలి. భారతదేశం చైనాను చూసి భయపడడంలేదు. సరిహద్దుల రక్షణ విషయంలో వలసిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకుంటూనే ఉన్నాము. ఉంటాము.

"మన సరిహద్దుల్లో మరొకరు అడుగుపెట్టడం పనికిరాదు. దురాక్రమణ భాగాలను విడిచినవాడే ఇరుగుపొరుగు దేశాలతో సఖ్య సంబంధాలుంటాయి. ఏప్రభుత్వమూ తన ప్రజలను ఇతరులు వేధిస్తూంటే చూస్తూ ఊరుకోదు.

చైనా టిబెట్ వ్యవహారాలలో జరిపిన దారుణ హింసా కాండను నిరసిస్తూ ఒక తీర్మానం చేశారు.

పోర్చుగీసుతో పోరాటానికి సంబంధించి సంతవరకూ అంగోలాతో మనకు దగ్గర సంబంధం ఉన్నది గోవాలో భారతీయులపై జరిపే దారుణచర్యల వంటివే పోర్చుగల్ నియంత అన్ని చలనలలో నడుపుతున్నారు. ఈ నిరంకుశత్వం అంతమొందాలని తీర్మానించారు.

గోవా సరిహద్దులలో విమోచనోద్యమ నిర్వహణకు ప్రభుత్వం అనుమతించాలని, గోవా ప్రజలూ, పరివారాలలోని వారూ చలనవాధులనుఎదిరించడానికిఅంగీకరించాలని అంటూ శ్రీ చమన్‌లాల్, పోర్చుగల్ నియంతవంటి నిరంకుశుడు ఈ ప్రపంచంలోనే ఉండరన్నారు.

ఉద్యోగుల వివాదాల పరిష్కారానికి యంత్రాంగం

సిబ్బంది ప్రతినిధులతో నందా చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 19

ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగుల మధ్య ఉద్భవించే వివాదాలపై సమక్ష సంప్రదింపులు, మధ్యవర్తి పరిష్కారం కుదర్చటానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై నిన్న ఇక్కడ కేంద్ర కార్మిక, ఉద్యోగ శాఖలమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, కేంద్ర సచివాలయ సిబ్బంది సంఘప్రతినిధుల మధ్య చర్చలు జరిగినవి.

రైల్వే, తంతి, తపాలాశాఖల సిబ్బందితో చర్చలు ఇదివరకే జరిగినవి.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు జర్మనీ పుస్తక విక్రేతల పురస్కారం

అంతర్జాతీయశాంతిబహుమానం యివ్వాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 19

ఫ్రాంకుఫర్టు (పశ్చిమజర్మనీ) లో ఏటేటా జరిగే అంతర్జాతీయ గ్రంథ ప్రదర్శనం అక్టోబరు 17 నుంచి 23 వరకూ జరుగుతుంది. ప్రపంచంలోని ప్రముఖ ప్రచురణకర్తలు, రెండు వేలమందిదాకా యీ ప్రదర్శనంలో పాల్గొంటారు. ఈసంవత్సరం భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు జర్మనీవునక వ్యాపారుల శాంతి బహుమతి బహూకరించబడుతుంది.

భారతప్రభుత్వం తరపున ప్రచురణల శాఖ డైరెక్టరు యీ ప్రదర్శనానికి హాజరవుతారు. భారతదేశంలోని ప్రచురణకర్తలందరికీ, తన ముఖ్య ప్రచురణలను భారతప్రభుత్వ ప్రచురణల శాఖకు పంపాలనికోరుతూ ఆహ్వానాలు పంపారు. ఆ విధంగా వచ్చిన ప్రచురణలనుంచి అంతిమ ఎన్నిక కేంద్ర సమాచార, రేడియో విద్యా, వైజ్ఞానిక పరిశోధనలూ సాంస్కృతిక వ్యవహారాలమంత్రిత్వ శాఖల ప్రతినిధులతోకూడిన ముగ్గురు సభ్యుల సంఘం చేస్తుంది.

కులూనుంచి ప్రధాని ఢిల్లీ ఆగమనం

తటస్థరాజ్యాల సభలో పాల్గొనటానికి యుగోస్లావియా వెళ్ళవచ్చునని సూచన

మనలి, జూన్, 19

కులూలోయలో 10 రోజుల విశ్రాంతి అనంతరం నేడిక్కడికి తిరిగి వచ్చిన ప్రధాని నెహ్రూ పాలం విమానాశ్రయంలో విలేకరులతో ముచ్చటిస్తూ సెప్టెంబరు ఒకటవ తేదీనాడు యుగోస్లావియాలోని బ్లెడ్ అనచోట జరిగే తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనటానికి తను వెళ్ళవచ్చునని అన్నారు.

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో మీరుపాల్గొంటారా అనివిలేకరులు ప్రశ్నించగా ప్రధాని మొదట "నాకు తెలియదు" అని అన్నారు. "నేను కొంచెం స్థిరపడి, ఈ విషయాలపై ఆలోచించుకొనివ్వండి" అని కూడా అన్నారు.

మీరు బెడ్ వెడతారా అని ఒక విలేకరి మళ్ళీ ప్రశ్నించగా ప్రధాని ఇలా అన్నారు "ఈ విషయాలగురించి నన్ను ఆలోచించనివ్వండి బహుశా నేను వెళ్ళవచ్చు.

కైరో సమావేశానికి సంబంధించి విజయవంతమైనదనే ఈ అభిప్రాయము అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ తమకు సమావేశాలగురించి తనకు కేం తెలియదని. తెలుసు కోవలసి ఉన్నదని అన్నారు.

ఒరిస్సాలో కాంగ్రెస్ విజయంపై వ్యాఖ్య

ఒరిస్సాలో కాంగ్రెస్ విజయాన్నిగురించి ప్రశ్నించగా ప్రధాని కాంగ్రెస్ గెలుపు తమ కాశ్చర్యకరంగా లేదని అన్నారు ఒరిస్సాలో ఉన్న వ్యక్తి తాము అ విషయం చెప్పామని అన్నారు

"ఒరిస్సాలో ఎన్నికల ప్రచారం అనంతరం తిరిగివస్తూ ఒరిస్సాలో ప్రతిపక్ష పార్టీలపట్ల నాకు జాలి కలుగుతున్నదని అన్నాను. వారు చాలా పోరంగా దెబ్బతింటారనే అభిప్రాయంతోనే అలా అన్నాను"

విమానాశ్రయంలో ప్రధానికి దేశ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, పరార్ స్వరణ్ సింగ్ శ్రీ సత్యనారాయణ సిన్హా, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి డాక్టర్ రామసుభగ్‌సింగ్, ఇతరమంత్రులు, పార్లమెంటుసభ్యులు మన స్వాగతం ఇచ్చారు. బిహార్ రాయబారి కూడా ప్రధానికి స్వాగతం ఇవ్వటానికి వచ్చారు.

ప్రధాని సంతోషంగాను, హుషారుగాను కనిపించారు నిగనిగలాడుతున్నారు. ప్రధాని మనుమడు సంజీవ్ కూడా అదే విమానంలో వచ్చారు.

మనలిలో తాము విశ్రాంతి తీసుకోవటమేగాక, పనికూడా చేశామని అన్నారు.

వివిధ పత్రికలు తమకు రాసిన ఉత్తరాలను ఎడిట్ చేసి ప్రచురణకు సిద్ధపరచాలని ప్రధాని వెళ్ళేటప్పుడు అనుకున్నారు ఆ పనేమైనా చేశారా అని ప్రశ్నించగా ప్రధాని అందుకు సమయంలేక పోయిందని అన్నారు

అంగోలాలో తిరుగుబాటుదారులదాడులు

[illegible] (అంగోలా) జూన్ 19

[illegible] అంగోలాలోని విల్లాబెంగో గ్రామాన్ని పోర్చుగీసు సైనిక దళాలవారు నిన్న తిరిగి స్వాధీన పర్చుకున్నారు.

మూడు గ్రామాలపైన తిరుగుబాటుదార్లు దాడులు చేశారు. నెగ్రో విమానాశ్రయం వద్ద 2 విమానాలు ధ్వంసమైనందుకు ఒక పోర్చుగీసు సైనికుడు మరణించాడు. నలుగురికి గాయాలు తగిలాయి.

కోయంబత్తూరు జవుళి కార్మికుల సమ్మె నోటీసులు

కరువుభత్యం హెచ్చించనందుకు నిరసన

కోయంబత్తూరు, జూన్ 19

గత సంవత్సరం జూన్ 30వ తేదీనాడు మద్రాసులో కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం జీవన వ్యయ సూచీలో ప్రతి పాయింటు పెరుగుదలకు రెండు నయాపైసల చొప్పున 1961 జూన్ ఒకటవ తేదీ నుంచి కరువుభత్యం ఇవ్వనందుకు నిరసనగా కోయంబత్తూరులోని 70 జవుళి మిల్లులకు జాతీయ జవుళిమిల్లు కార్మికుల సంఘం వారు నేడు సమ్మె నోటీసు ఇచ్చారు.

జూలై 25వ తేదీనుంచి కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభించ గలరని ఆ నోటీసులు తెల్పుతున్నవి.

ఐ ఎన్. టి యు సి. కి అనుబంధంగా ఉన్న జాతీయ జవుళి కార్మిక సంఘంలో 15 వేలమంది సభ్యులు ఉన్నారని అంటున్నారు.

కార్మిక సంఘం కార్యవర్గం నిన్న రాత్రి సమావేశం జరిపి సమ్మె నిర్ణయాన్ని గైకొన్నది.

Printed by K. K. Pattabhiram, B.A. at the "Ocean Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K. K. Nandagopal, I.M.E.K. for the Proprietors "Andhra Bhoomi" Editor P. Nageshwara Rao.

చంద్రబింబం వంటి ఆమె ముఖారవిందము తీపితో తొణికిసలాడుతున్నది! శ్రీ సౌందర్యము ఆమె ముఖ వర్ణపుపై ఆధారపడి వుంటుందని ఆమెకు బాగా తెలుసను మైరపిపోయే వర్ణపు-చిన్నా తళుకు, కాంతి లావణ్యములతో ఉత్తమమయినవి

రెమీ

పౌడర్ పౌడరు

సోల్ డిస్ట్రిబ్యూటరు

ఎ ఎం ఆర్ అండ్‌కో, బొంబాయి-2



లయన్ డీసెల్

8/10 హెచ్ పి.

ధర:-

డి ఎల్ 1-8 హెచ్ పి .. రు 2,105-00

డి ఎల్ 2 10 హెచ్ పి . రు 2 820 00

అమ్మకం పన్ను కాకుండా

హిందుస్తాన్ మోటార్ కార్పొరేషన్ లిమిటెడ్

8, ఇండియా ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా

: ఆంధ్రప్రదేశ్‌కు డీలర్లు :

ప్రీమియర్ ఏజన్సీస్

141, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్

మీ శరీరచాయ మృదువుగాను, ప్రకాశవంతంగాను ఉండటానికి....

మలబార్ సాండల్ వుడ్ సబ్బు అత్యుత్తమ సాధనము ప్రతిరోజు ఉదయం ఈ సబ్బుతో స్నానం చేయడం మొదలు పెట్టండి. రోజంతా ఎంత తాజాగాను హాయిగాను ఉంటుందో మీకే తెలుస్తుంది.

మలబార్ సాండల్‌వుడ్ సోప్

వెజిటబుల్ సోప్ వర్క్స్, కాలికట్

డిస్ట్రిబ్యూటర్స్: ఓమ్ ఏజన్సీస్, 48 మహాత్మాగాంధీ రోడ్ సికిందరాబాద్